క్లుప్తంగా

సురేష్‌గుప్తాకు పురస్కారం



పురస్కారం అందుకుంటున్న సురేష్‌గుప్తా

రామగిరి(నల్లగొండ): పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఇచ్చే గ్రీన్ ఛాంపియన్ పురస్కారం ఈ సంవత్సరం నల్లగొండకు చెందిన పర్యావరణ వేత్త సురేష్ గుప్తాను వరించింది. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో సురేష్ గుప్తా గ్రీన్ ఛాంపియన్ షిప్ -2024 పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఎన్జీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షుడు డాక్టర్ తండు కృష్ణకౌండిన్య మాట్లాడుతూ సురేష్ గుప్తా గ్రీన్ ఛాంపియన్ పురస్కారం అందుకోవడం నల్లగొండకు గర్వకారణమని అన్నారు. సృజన సాహితీ అధ్యక్షుడు పెరుమాళ్ళ ఆనంద్ మాట్లాడుతూ సురేష్ గుప్తా ప్రతిఒక్కరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు. సురేష్ గుప్తాను అభినందించిన వారిలో సృజన సాహితీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సాగర్ల సత్తయ్య, ఉనికి సామాజిక వేదిక అధ్యక్షుడు బండారు శంకర్, మాదగాని శంకరయ్య, శీలం భద్రయ్య కనకటి రామకృష్ణ తదితరులున్నారు.

స్నేహితుడికి ఆర్థిక చేయూత



ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

నార్కట్‌పల్లి : మండలంలోని కొండపాకగూడెంకు చెందిన ఎండీ.సయ్యద్ ఇటీవల ట్రాక్టర్ నడుపుతూ అదుపు తప్పి కింద పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న నార్కట్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 1999-2000 బ్యాచ్ టెన్త్ క్లాస్ స్నేహితులు బుధవారం సయ్యద్‌ను పరామర్శించి రూ.32 వేలు అందజేశారు. కార్యక్రమంలో యుగంధర్‌రెడ్డి, విజయ్‌కుమార్, లింగయ్య, ఎస్ సుధాకర్, రమేష్, ఎస్ జానయ్య, శ్యామ్, రమేష్, దుర్గ, స్వప్న, భరత్, భూషన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, నాగలక్ష్మి, మమత పాల్గొన్నారు.

సీపీఎం నాయకుడు మృతి

చండూరు(గట్టుప్పల్): సీపీఎం గట్టుప్పల్ పట్టణ శాఖ సభ్యుడు కురుమతి అబ్బయ్య(62) గుండెపోటుతో బుధవారం మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని సీపీఎం నాయకులు సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో బండ శ్రీశైలం, కర్నాటి సుధాకర్, అచ్చిని శ్రీనివాస్, ఎండీ రబ్బాని, ఖమ్మం రాములు, వల్లూరి శ్రీశైలం, కర్నాటి తుకారం, కర్నాటి యాదయ్య, పెద్దగాని నరసింహ, బొబ్బల చంద్రయ్య, ఖమ్మం అబ్బయ్య, భిక్షం, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరాటే బెల్టు గ్రేడింగ్ టెస్టు



సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులు

నల్లగొండ టౌన్ : చిన్నతనం నుంచే విద్యార్థులు కరాటే, ఇతర ఆటలు ఆడడం ద్వారా మానసికంగా పరిపక్వత పొందుతారని ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం కార్యనిర్వాహక కార్యదర్శి పి.నర్సిరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రంలో కరాటే బెల్టు గ్రేడింగ్ టెస్టు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చదవుతోపాటు క్రీడలు, కరాటే వంటి వాటిలో ప్రావీణ్యత సాధించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో చీఫ్ ఎగ్జామినర్ ఆర్.సుదర్శన్, మాస్టర్లు కె.నగేష్, సాగర్, పవన్‌కళ్యాణ్, నిఖిల్, విష్ణు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించాలి



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

నార్కట్‌పల్లి : ఉపాధి హామీ పథకంలో పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య బుధవారం మండల కేంద్రంలో ఏపీఓ యాదయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ కూలీలకు సకాలంలో వేతనాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పెండింగ్ బకాయిలపై ఈ నెల 8న నల్లగొండలోని డీఆర్‌డీఏ కార్యాలయం ఎదుట చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకు పెద్దులు, మండల కార్యదర్శి దండు నాగరాజు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయ్యన్న, దండు శ్రీను పాల్గొన్నారు.

బీభత్సం సృష్టిస్తున్న వానరాలు

- రైతుల పంట పొలాలు ధ్వంసం
- ఇళ్ల ఆవరణలో మొక్కలు పీకివేత
- వారించబోతే గాయపరుస్తున్న కోతులు
- ఇబ్బందులు పడుతున్న కేతేపల్లి మండల రైతులు, ప్రజలు



కేతేపల్లి-కొత్తపేటకు వెళ్లే దారిలో హల్‌చల్ చేస్తున్న కోతులు

కేతేపల్లి: మండలంలో వానరాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. మండల వ్యాప్తంగా 16 గ్రామ పంచాయతీల్లో ఈ సమస్య ప్రజలను తీవ్రంగా వేధిస్తోంది. ఆరేళ్ల క్రితం ఎక్కడి నుంచో పదుల సంఖ్యలో గుంపులుగా ఆయా గ్రామాలకు వచ్చిన కోతులు నేడు వందల సంఖ్యలోకి పెరిగాయి. గుంపులుగా వస్తున్న కోతులు ఏకంగా ప్రజలపై దాడులకు దిగుతున్నాయి తలుపులు తీస్తే ఇళ్లను గుల్ల చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. గ్రామాల్లో ఇళ్లపై పెంకులను తొలగించి బీభత్సం సృష్టిస్తున్నాయి. పైకప్పులను సరి చేసేందుకు వేల రూపాయలు ఖర్చు అవుతోందని యజమానులు ఆందోళన చెందుతున్నారు.

పంటల ధ్వంసం..

ఇళ్ల పెరట్లో పెంచుకుంటున్న పండ్లు, పూలు, కూరగాయాల మొక్కలను పీకివేయడంతో పాటు కుండీలను ధ్వంసం చేస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. దీంతో మొక్కలను పెంచడం మానేస్తున్నామని పేర్కొంటున్నారు. కోతుల బాధ భరించలేక ఎప్పుడూ తలుపులు మూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, వాపోతున్నారు. ఆదమరిస్తే కోతులు ఇళ్లల్లో దూరి సామగ్రిని ఎత్తుకెళ్తున్నాయి. ఆసమయంలో వారించబోయిన ప్రజలపై కోతులు దాడి చేసి గాయపరుస్తున్నాయి. కనీసం దుకాణాల నుంచి వంట సామగ్రిని తీసుకు రావడం కష్టంగా మారింది. చేతిలో వస్తువులున్న సంచులను వెనకాల నుంచి వచ్చి లాగేసుకుంటున్నాయి. ఇంటిపై కప్పులపై ఉంచిన నీటి ట్యాంకులు, టీవీ యాంటీలను ధ్వంసం చేస్తున్నాయి. గుంపులుగా వ్యవసాయ భూములపై దాడులు చేసి పంటలను ధ్వంసం చేస్తున్నాయి. వ్యవసాయ బావుల వద్ద ఉన్న తాటిచెట్లకు బిగించిన లొట్లను పగులగొడుతున్నాయని, దీంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని గీత కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, గ్రామాల ప్రజా ప్రతినిధులు స్పందించి కోతుల భారి నుంచి తమను రక్షించాలని ప్రజలు కోరుతున్నారు. కోతులను పట్టించి అడవిలో విడిచి పెట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

కోతులను తరలించాలి



గ్రామంలో కోతుల బెడద ఎక్కువగా ఉంది. ఇళ్ల తలుపులు తెరిచి ఉంచాలంటే దడ పుడుతుంది. చంటి పిల్లలపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. కోతులను పట్టించి ఇక్కడ నుండి తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి.

– భద్రయ్య, కొత్తపేట

పంటలను ధ్వంసం చేస్తున్నాయి



గుంపులుగా వచ్చి కోత దశలో ఉన్న పంటలను ధ్వంసం చేస్తున్నాయి. వెళ్లగొట్టేందుకు ప్రయత్నిస్తే దాడులు చేస్తున్నాయి. పంట కోసేంత వరకు వంతుల వారీగా రైతుల మందరం పంటచేల వద్ద ఉదయం నుంచి సాయంత్రం వరకు కాపలా కాస్తున్నాము. కోతుల బారి నుంచి రక్షించాలి.

– ముండ్ల మల్లయ్య, రైతు, కేతేపల్లి

విద్యుత్ సమస్యలను పరిష్కరించండి



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య

కట్టంగూర్ : విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా ట్రాన్స్‌కో అధికారులు తగు చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల ఈదురు గాలులతో విద్యుత్ స్తంభాలు కూలడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నూతన స్తంభాలు వెంటనే ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలన్నారు. కోతలు లేని విద్యుత్ సరఫరా చేయాలన్నారు. మండల కేంద్రంలో విద్యుత్ సరఫరా అస్తవ్యస్తంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా సిబ్బంది పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వెంటనే సమస్యలు పరిష్కరించాలన్నారు. ఆలస్యంగా ప్రారంభమైన జనరల్ బాడీ సమావేశం గంటలోపే ముగిసింది. ఈ సమావేశంలో జెడ్పీటీసీ తరాల బలరాములు, సూపరింటెండెంట్ చింతమల్ల చలపతి, డీటీ సుకన్య, వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, ఎంఈఓ మేక నాగయ్య, ఏపీఓ కడియం రాంమోహన్, ఏపీఎం సైదులు పలు శాఖల ఏఈలు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ శ్రీను

కట్టంగూర్ : సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కట్టంగూర్ ఎస్‌ఐ శ్రీను సూచించారు. బుధవారం మండల కేంద్రంలో ప్రజలకు సైబర్ క్రైమ్‌పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. స్పామ్ కాల్స్ వస్తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. పరిచయం లేని వ్యక్తుల నుంచి వచ్చిన కాల్స్‌కు ఎలాంటి సమాచారం ఇవ్వొద్దన్నారు. ఎస్‌ఎంఎస్ రూపంలో వచ్చిన లింక్‌లను ఓపెన్ చేసి మోసపోవద్దన్నారు. బ్యాంకు ఖాతాల వివరాలు, ఓటీపీ నంబర్ చెప్పొద్దని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది సత్యనారాయణ, శంకర్ పాల్గొన్నారు.

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి

చౌటుప్పల్ : న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ దుస్స జనార్దన్ అన్నారు. స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులోని బార్ అసోసియేషన్ కార్యాలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. న్యాయ చట్టాలకు సంబంధించిన పుస్తకాలను న్యాయవాదులకు పంపిణీ చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్, ప్రతినిధులు రాపోలు వేణు, జెల్ల రమేష్, తాడూరి పరమేష్, అల్లి స్వాతి, వెంకటాచలపతి, భిక్షపతి, నర్సింహారెడ్డి, బడుగు శ్రీకాంత్, జంగయ్య, శ్రీశైలం, రాఘవేంద్ర, ఖయ్యూం, జ్యోతి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

శివపార్వతుల మాస కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు

మునుగోడు: మాస శివరాత్రి సందర్భంగా మండల కేంద్రంలోని శివరామక్షేత్రాలయంలో బుధవారం ఆలయ పూజారి కొండోజు నవీన్‌చారి ఆధ్వర్యంలో శివపార్వతుల మాస కల్యాణం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామానికి చెందిన పలువురు భక్తులు కల్యాణానికి హాజరై దేవతలకు వడి బియ్యం పోశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ పాల్వాయి చెన్నారెడ్డి, పాలకూరి నర్సింహాగౌడ్, పెరమాండ్ల ప్రమోద్‌కుమార్, శ్రీరామోజు శ్రీనివాస్, సింగం గిరిధర్, నర్సింహ, మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్య కేంద్రాలపై దాడులు నిలిపివేయాలి

శాలిగౌరారం: నిబంధనలకు విరుద్ధంగా వైద్యం చేస్తున్నారంటూ గ్రామీణ వైద్య కేంద్రాలపై వైద్య శాఖ అధికారులు చేస్తున్న దాడులను నిలిపివేయాలని గ్రామీణ వైద్యుల సంఘం సీనియర్ ప్రతినిధి వీపూరి పరాంకుశం అన్నారు. మండల కేంద్రంలో బుధవారం జరిగిన మండల గ్రామీణ వైద్యుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐఎంఏ వైద్యుల వద్ద కనీసం ఆరు సంవత్సరాలు పనిచేసి శిక్షణ పొందిన తర్వాతే గ్రామీణ వైద్యులు ప్రజలకు కనీస వైద్య సేవలను అందిస్తున్నారన్నారు. ఈక్రమంలో నిబంధనలకు విరుద్ధంగా గ్రామీణ వైద్యులు పనిచేస్తున్నారంటూ ఎస్ఎంసీ(స్టేట్ మెడికల్ కౌన్సిల్), ఎన్ఎంసీ(నేషనల్ మెడికల్ కౌన్సిల్), ఐఎంఏ(ఇండియన్ మెడికల్ అసోసియేషన్) ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యుల ప్రాథమిక చికిత్స కేంద్రాలపై అధికారులు దాడులు చేస్తూ కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. సమావేశంలో సంఘం మండల అధ్యక్షుడు బండారు ధనుంజయ్య, గౌరవ అధ్యక్షుడు దునుక వెంకన్న, ప్రతినిధులు మాదు వెంకన్న, మహేశ్, అశోక్, నర్సింహాచారి, వెంకటనర్సయ్య, శంకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ఐఐటీ కోచింగ్

- దాతల సహకారంతో నార్కట్‌పల్లి హైస్కూల్లో శిక్షణ
- వేసవి సెలవులు సద్వినియోగం చేసుకున్న విద్యార్థులు
- హర్షం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు



విద్యార్థులకు బోధన చేస్తున్న ఉపాధ్యాయుడు

నార్కట్‌పల్లి : ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు ఐఐటీ కోచింగ్ ఇవ్వాలనే ఉద్దేశంతో ఓ ప్రధానోపాధ్యాయుడు వేసవి సెలవుల్లో దాతల సహకారంతో కోచింగ్ ఇప్పిస్తున్నారు. నార్కట్‌పల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు రాములు.. వేసవి కాలం సెలవులు ప్రకటించే ముందు విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి వేసవి కాలంలో విద్యార్థులకు ప్రత్యేక కోచింగ్ ఇప్పించాలని సూచించారు. అందుకు విద్యార్థుల తల్లిదండ్రులు డబ్బులు లేకపోవడంతోనే తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నట్లు తెలిపారు.

విశ్రాంత ఉపాధ్యాయుడి సహకారంతో..

విద్యార్థులు వేసవి సెలవులు వృథా చేసుకోవద్దనే ఉద్దేశంలో ప్రధానోపాధ్యాయుడు రాములు దాతలను సంప్రదించారు. గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు చొల్లేటి బ్రహ్మచారి, వారి కుమారులు విద్యార్థుల ఐఐటీ కోచింగ్ కోసం ఖర్చు పూర్తిగా భరిస్తామని ముందుకు వచ్చారు. తక్షణమే వారి సహకారంతో విద్యార్థులకు కోచింగ్ ప్రారంభించారు. నల్లగొండ నుంచి వచ్చిన నిపుణులు పాఠశాలలోని దాదాపు 25 మంది విద్యార్థులకు నెల రోజులపాటు ఐఐటీ కోచింగ్ ఇచ్చారు. విద్యార్థులు వేసవి సెలవులు వృథా చేసుకోకుండా శిక్షణ ఇప్పించడంపై విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

క్రమశిక్షణతో చదువుకుంటున్నారు



ప్రధానోపాధ్యాయుడు రాములు కృషి, దాతల సహకారంతో పాఠశాలలో వేసవి కాలంలో ఐఐటీ క్లాసులు ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు ఎంతో ఉపయోగం కలిగింది. కోచింగ్ తీసుకోవడం వల్ల పిల్లలు ఇంటికి వచ్చి క్రమశిక్షణతో చదువుకుంటున్నారు. విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకున్నారు.

-వర్రె సత్యనారాయణ, విద్యార్థి తండ్రి

ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేశాం



విద్యార్థులు వేసవి సెలవులు వృథా చేసుకోవద్దనే ఆలోచనతో ఈ శిక్షణ శిబిరం ప్రారంభించాం. పాఠశాలలో 6 నుంచి 9 తరగతి చదివే విద్యార్థులకు దాతల సహకారంతో ఐఐటీ కోచింగ్ ఇచ్చాం. 10వ తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేసి ఇంగ్లిష్ సబ్జెక్టుపై ప్రత్యేక శిక్షణ ఇప్పించాం.

-రాములు ప్రధానోపాధ్యాయుడు

పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

నకిరేకల్ : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని నకిరేకల్ మున్సిఫ్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌కె.ఆరిఫ్ కోరారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా జనవిజ్ఞాన వేదిక, న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కోర్టు ఆవరణలో బుధవారం ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై అందరికీ అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పూజర్ల శంభయ్య, జేవీవీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుకుకుంట్ల విద్యాసాగర్‌రెడ్డి, జేవీవీ సభ్యులు బి.సుధాకర్, నగేష్, విక్రమ్, బార్ అసోసియేషన్ ప్రతినిధులు సైదులు, సోమయ్య, ప్రకాష్‌రావు, పోతుల మల్లయ్య, నాగరాజు, నోముల గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

క్లీన్ హోం గ్రీన్ హోం ఆధ్వర్యంలో..

నల్లగొండ: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం నల్లగొండలోని నాగార్జున కాలనీలో క్లీన్ హోం గ్రీన్ హోం ఆర్గనైజర్ మణిరాజు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో 48వ వార్డు కౌన్సిలర్ యామ కవితాదయాకర్ పాల్గొని మాట్లాడుతూ కాలనీ పార్కు చుట్టూ సుమారు 50 మొక్కలు నాటినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాంపల్లి మనోహర్, మామిడాల ప్రవీణ్, గట్టు సుధ, రజిత, కవిత, కృష్ణవేణి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో..

నల్లగొండ రూరల్: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మహాత్మాగాంధీ యూనివర్సిటీలో బుధవారం సైన్స్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్ 2,3,4 విభాగాల విద్యార్థులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రేమ్‌సాగర్, మద్దిలేటి, జి.సుధాకర్, బి.వీరస్వామి, పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ ఆధ్వర్యంలో..

రామగిరి(నల్లగొండ): ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఎన్జీ కళాశాల ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ చేశారు. ముందుగా ఎన్జీ కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ఎన్‌సీసీ 31వ బెటాలియన్ అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ అనుజ్మస్ హాజరై మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన అందరి బాధ్యత ప్రతిపౌరుడిపై ఉందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఉపేందర్ మాట్లాడుతూ వాతావరణంలో వచ్చే మార్పులు, ప్రకృతి వైపరిత్యాలు, భూకంపాలు, ఇండస్ట్రీయల్ కాలుష్యం వల్ల మానవాళికి ముప్పు ఉందన్నారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ సుబేదార్ మేజర్ ఎల్.మాధవరావు, కళాశాల ఎన్‌సీసీ ఆఫీసర్ చిలుముల సుధాకర్, సంతోష్, ఎన్‌సీసీ కేడెట్లు పాల్గొన్నారు.



నల్లగొండ: మొక్క నాటుతున్న కౌన్సిలర్ యామ కవిత



నల్లగొండ రూరల్: మొక్కలు నాటుతున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు



నల్లగొండలో మొక్కలు పంపిణీ చేస్తున్న ఎన్‌సీసీ అధికారులు



నకిరేకల్ : కోర్టు ఆవరణలో మొక్క నాటుతున్న జడ్జి ఆరీఫ్

పర్యావరణాన్ని పరిరక్షించాలి

చిట్యాల: పర్యావరణాన్ని పరిరక్షించడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని చిట్యాల మండల ఎన్ఆర్ఈజీఎస్ ఈసీ జీడిమెట్ల మల్లేష్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఉరుమడ్ల గ్రామంలో బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పర్యావరణ సమతుల్యత ఉంటేనే జీవరాశుల మనుగడ ఉంటుందన్నారు. నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సిద్ది వీరసోమయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మర్రి రమేష్, ఉపాధి హామీ కూలీలు, రైతులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

కట్టంగూర్ : పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యతని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త డాక్టర్ మమత అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో కోణం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పత్తి పంటలో సస్యరక్షణ చర్యలు, సుస్థిర వ్యవసాయం, చీడపీడల నివారణ, పోషకాల యాజమాన్యం, అధిక సాంద్రత పద్ధతులను అవలంబిస్తూ విత్తనాలు విత్తుకోవడం ద్వారా అధిక దిగుబడులు సాధించుకోవచ్చన్నారు. పత్తి పంటలకు వచ్చే చీడపీడలు, యాజమాన్య పద్ధతులు, వాతావరణ ప్రాముఖ్యతను వివరించేందుకు కోణం ఫౌండేషన్ ప్రతినిధులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కట్టంగూర్‌కు చెందిన కోణం సందీప్ తన సొంత ఊరుకు మేలు చేయాలనే తపనతో కోణం ఫౌండేషన్ నెలకొల్పి రైతులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రోగ్రాం మేనేజర్ బియ్యాని మహేష్, సిబ్బంది నరేష్, అంజయ్య, పరుశురాములు, నర్సింహ, యాదగిరి పాల్గొన్నారు.

మర్రిగూడ : పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని కమ్మగూడ మాజీ సర్పంచ్ మార్నేని నిర్మలలూర్ధయ్య అన్నారు. బుధవారం పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కొయ్య ఆరోగ్యం, కిశోర్, రాజు, సురేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



కట్టంగర్ : రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త మమత



మర్రిగూడ : కమ్మగూడలో మొక్కలు నాటుతున్న గ్రామస్తులు



చిట్యాల: కూలీలకు అవగాహన కల్పిస్తున్న ఈసీ మల్లేష్

వేసవి శిబిరాల ఏర్పాటు అభినందనీయం



సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థినులతో ఎంఈఓ అరుంధతి

రామగిరి(నల్లగొండ): విద్యార్థులకు వేసవి శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎంఈఓ కత్తుల అరుంధతి అన్నారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని బోయవాడ హైస్కూల్లో జిల్లా బాల కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొని నృత్య శిక్షణ, టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సుల్లో ప్రావీణ్యం పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవికాలంలో విద్యార్థులు తమ సమయాన్ని వృథా చేసుకోకుండా శిక్షణ తీసుకోవడం గొప్ప విషయమన్నారు. బాలు మాస్టర్, జిల్లా మహిళా ప్రాంగణం మేనేజర్ అనిత, ట్రైనర్లు ప్రణతి, ఉపేంద్రచారి, వెంకటేశ్వర్లు, ఫజల్ బేగం, జిల్లా బాల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి సత్కారం



నకిరేకల్ : చామలను సత్కరిస్తున్న దైద రవీందర్

నకిరేకల్ : భువనగిరి ఎంపీగా గెలిచిన చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని బుధవారం కాంగ్రెస్ నేత దైద రవీందర్ కలిసి సత్కరించారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

కిరణ్‌కుమార్‌రెడ్డిని కలిసిన నాయకులు

చిట్యాల: భువనగిరి ఎంపీగా ఎన్నికైన చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని హైదరాబాద్‌లో చిట్యాల మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ అర్రూరి శ్రీశైలం ప్రజాపతి, మైనార్టీ సెల్ నాయకుడు షేక్ జహంగీర్ పాల్గొన్నారు.

కంపచెట్లతో కమ్మేసిన రోడ్డు



కొరటికల్-గూడపూర్ రోడ్డు

మునుగోడు: మండలంలోని గూడపూర్ నుంచి కొరటికల్ గ్రామానికి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా కంప చెట్లు ఏపుగా పెరగడంతో రోడ్డు అంతా కమ్మేసింది. దీంతో ఆ రోడ్డు వెంట రాకపోకలు జరిపే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు 3 కిలో మీటర్ల వరకు చెట్లు ఏపుగా పెరగడంతో 3 కిలోమీటర్ల వరకు కూడా రోడ్డు కన్పించకుండా ఉంది.

ఘనంగా అఖండ మహా మృత్యుంజయ యజ్ఞం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీసోమనాథక్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం శ్రీఅఖండ మహామృత్యుంజయ యజ్ఞం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సందగళ్ల విజయసతీష్, బొడిగె అరుణబాలకృష్ణ, శ్రీసోమనాథక్షేత్ర ట్రస్ట్ ప్రతినిధులు బడుగు నర్సింహ్మా, మండలోజు సుభాష్‌చారి, వేముల నర్సింహ్మా, గట్టు ప్రభాకర్, ఈశ్వరయ్య, కృష్ణమూర్తి, రవీందర్, గణేష్, సులోచన, యమున, అమృతమ్మ, లలిత, తదితరులు పాల్గొన్నారు.